క్లుప్తంగా

భూపతిరెడ్డికి మద్దతుగా తీర్మానం



సిరికొండ: మండలంలోని కొండాపూర్ ముది రాజ్ సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డికి మద్దతు తెలిపారు. గ్రామంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు కాంగ్రెస్‌కి ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సంఘ సభ్యులు తెలిపారు. మండలాధ్యక్షుడు కుందేళ్ల శ్రీనివాస్, వినోద్, బన్నీ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పట్టించుకోని పార్టీలను ఓడించాలి



ఖలీల్‌వాడి: పదేళ్లుగా ప్రజా సమస్యలను పట్టించుకోని, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, సుధాకర్‌లు పేర్కొన్నారు. నగరంలోని శ్రామిక భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మోదీ, కేసీఆర్ ప్రభుత్వాలు కాంట్రాక్టు సిబ్బందికి, కార్మికులకు తీరని అన్యాయం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు వెంకన్న, రాజేశ్వర్, మల్లేష్, జిల్లా నాయకులు సత్యక్క, సాయరెడ్డి, లక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.

పీజీ ఫ్యాకల్టీని నియమించాలి



ఖలీల్‌వాడి: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో పీజీ విద్యార్థులకు క్లాసులు నిర్వహించడానికి తగిన ఫ్యాకల్టీని నియమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, నాగేష్, సలీం, విద్యార్థులు ప్రసన్న, అంకిత, ప్రత్యూష, శ్రీమణి, అముక్త, మౌనిక, సంధ్యా, నికిత, అంకిత, గిరిజ, సుమయ్య, తమిల్, సారిక, మదిప, లిఖిత, శ్రియ,రాణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బిగాల మిస్టర్ డెవలప్‌మెంట్



నిజామాబాద్‌నాగారం: ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా రెండు పర్యాయాలు గెలిచి నగరాభివృద్ధికి నిధులు సమకూర్చడంతో మిస్టర్ డెవలప్‌మెంట్‌గా మారినట్లు సామాజికవేత్త కెకె ఖలీద్ ఖాన్ అన్నారు. నగరంలోని ఆయన నివాసంలో గురువారం ఖలీద్‌ఖాన్ విలేకరులతో మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్‌కు ఇప్పటివరకు రూ.900 కోట్ల నిధులు తీసుకువచ్చారని తెలిపారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితతోపాటు మిగితా బీఆర్ఎస్ ప్రతినిధులు ఆయనను మిస్టర్ డెవలప్‌మెంట్‌గా పిలుస్తున్నారని గుర్తు చేశారు. నగరాభివృద్ధి చేసిన వారిని గుర్తించాలని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన గూండ్ల పెంటవ్వ అనే వృద్ధురాలు అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. బాధిత కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మాజీ ఎంపీపీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి రూ.10వేలు, సర్పంచ్ నోముల విజయ లక్ష్మిరెడ్డి రూ.3వేల ఆర్థికసాయాన్ని అందించారు.

రక్తదాన శిబిరం



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో గురువారం ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 40 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ రక్తదానం చేశారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కమ్మర్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన ఆమేర్ కుటుంబానికి కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. బీటెక్ చదువుతున్న ఆమేర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సునీల్‌రెడ్డి రూ.10 వేలు పంపించగా, స్థానిక నాయకులు రవి, రఫీ, శేఖర్ బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు.

పేదల సమస్యలు పరిష్కరిస్తాం



స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ



కాంగ్రెస్‌లో చేరిన యువకులతో షబ్బీర్ అలీ

- నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ
- నగరంలో జోరుగా ఎన్నికల ప్రచారం

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే పేదల సమస్యలను పరిష్కరిస్తామని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన కంఠేశ్వర్ కాలనీ వద్ద స్ట్రీట్‌కార్నర్ మీటింగ్ నిర్వహించి, మాట్లాడారు. తొమ్మిదేళ్లు పాలించిన నాయకులు నగరాభివృద్ధి ఎక్కడ జరిగిందో స్పష్టం చేయాలన్నారు. నాయకులు అభివృద్ధి చెందారే తప్ప నగరం అభివృద్ధి చెందలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుతో ప్రజలు నిరాశతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలతో ఇంటింటికి పోతామని తెలిపారు.

వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు..

నగరంలోని దుబ్బ రోడ్డులోని రెడ్డి సంఘంలో కురుమ, యాదవ సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో షబ్బీర్‌అలీ పాల్గొని, మాట్లాడారు. మాయమాటలు చెప్పి మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ఓటుతోనే సమాధానం చెప్పాలన్నారు. అలాగే నగరంలోని గాయత్రినగర్ వెంకటేశ్వర కల్యాణ మండపంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో షబ్బీర్‌అలీ పాల్గొని, మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాల ప్రజల బతుకులు బాగు పడతాయని తెలిపారు. విశ్వబ్రాహ్మణులు తమ భవిష్యత్, పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్ బీజేపీ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రమేష్, సందీప్, నవీన్, మహేష్, రాజు, గణేష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 48వ డివిజన్ నాయకుడు మాదాసు ఆనంద్, బీజేపీ నాయకుడు కజ్జాపు నరేందర్‌గుప్తా, కుమ్మరి శాలివాహన సంఘసభ్యులు వంద మంది, ఎన్ఆర్ఐ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజర్ గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నగరంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా గులాబి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా బిగాల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులవుతున్న వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సూదం రవి చందర్,సిర్ప రాజు ,బాబ్ల్యూ ఖాన్,మాదని శ్రీధర్, నర్సింహ, అనిల్‌యాదవ్, కరిపే రాజు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేస్తాం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



రామడుగులో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో బాజిరెడ్డి

ధర్పల్లి: మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అసైన్ భూములపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి, యాజమాన్య హక్కులను కల్పిస్తామని రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని రామడుగు, కేశరం, మైలారం, చల్లగర్గే, దుబ్బాక ,రేకులపల్లి దమన్నపేట్ గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బాజిరెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తనపై చేసిన అసత్య ప్రచారాలును ఖండించారు. నష్టాల్లో ఉన్న టీఎస్ ఆర్టీసీని కాపాడుకునేందుకు ఆర్టీసీ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఒక రూపాయి జీతం తీసుకోకుండా పనిచేశానన్నారు. నాపై అసత్య ఆరోపణలు చేసిన రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో జైలు శిక్ష అనుభవించాడన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలను ప్రజలు నమ్మితే మోసపోతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే పింఛన్లను విడతల వారీగా రూ.5వేలకు పెంచుతామన్నారు. మరోసారి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్, మహిపాల్, మురళిగౌడ్, రాజుపాల్, కిషోర్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది ఎంసీ గిరిజనులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో పార్టీలో చేరారు. డైరెక్టర్ లింబా నాయక్‌తో పాటు ప్రకాశ్‌నాయక్, శ్రీనివాస్ నాయక్, రమేష్ నాయక్, ధారాసింగ్, రంగా, బాల్యా, సర్దార్, శ్రీను ఉన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తా

- నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి



మాట్లాడుతున్న భూపతిరెడ్డి

మోపాల్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో, నిజామాబాద్ రూరల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని పార్టీ రూరల్ అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని బాడ్సి, చిన్నాపూర్, కులాస్పూర్, కంజర్, మోపాల్, తాడెం, బోర్గాం గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూపతిరెడ్డికి మహిళలు మంగళహారతులు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, వారు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కులాస్‌పూర్ గ్రామాన్ని దత్తత తీసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. రూరల్‌లో చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. నాయకులు నగేష్‌రెడ్డి, శేఖర్ గౌడ్, ముప్ప గంగారెడ్డి, యాదగిరి, సూర్యారెడ్డి, సాయిరెడ్డి, రవి, గంగారెడ్డి, పోశెట్టి, దిలావర్ హుస్సేన్, ప్రవీణ్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, రఘు, సుభాష్, శేఖర్ రెడ్డి, మహేందర్, జలంధర్ రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మోపాల్: డిచ్‌పల్లి, మోపాల్ మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. న్యాల్‌కల్ మాజీ సర్పంచి కూర గంగాధర్, కులాస్‌పూర్ మాజీ ఎంపీటీసీ ఆకుతోట సాయన్న, ధర్మారం(బి) సీనియర్ నాయకులు పులి వెంకటేశ్వర్‌రావు, ఉపసర్పంచి ఎలేందర్, వార్డుసభ్యుడు సంతోష్, బాబు యాదవ్, గొస్లి ఖాన్‌తోపాటు పలువురు కార్యకర్తలు చేరారు. నాయకులు నగేష్‌రెడ్డి, కంచెట్టి గంగాధర్, డాక్టర్ షాదుల్లా పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఓట్ ఫ్రం హోం'





ఖానాపూర్‌లో ఓట్ ఫర్ హోమ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది.. న్యాల్‌కల్‌లో..

నిజామాబాద్ రూరల్ : మండలంలోని కాలూర్, ఖానాపూర్, గుండారం, కేశాపూర్, ధర్మారం(ఎం), గ్రామాల్లో ఉన్న 63 మంది వయోవృద్ధులు, వికలాంగులకు ఎన్నికల అధికారి తహసీల్దార్ అనూరుద్ ఓట్ ఫ్రం హోం నిర్వహించారు. మండలంలో 65 మంది వికలాంగులు, వయోవృద్ధులు ఉండగా గురువారం 43 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రంజిత్, ఎస్‌హెచ్‌వో మహేశ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో 80ఏళ్లపైబడిన వృద్ధులు గురువారం ఓటింగ్ ఫ్రం హోం ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 58 మందిని గుర్తించగా, 35 మంది ఓట్లు వేశారు. తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్, ఎస్‌హెచ్‌వో గంగాధర్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రక్రియ కొనసాగింది. శుక్రవారం మిగతా వారితో ఓటు వేయిస్తామని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.

సమాచారం..

నేడు నగరానికి త్రిదండి చిన్న జీయర్ స్వామి రాక

నిజామాబాద్ సిటీ: నగరంలోని సుభాష్‌నగర్ రామాలయానికి నేడు సాయంత్రం శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి విచ్చేస్తున్నట్లు రామాలయం ఆలయ కమిటీ చైర్‌పర్సన్ సరళ మహేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రామాలయంలో నేటి నుంచి 27వరకు సీతారామచంద్ర స్వామి పవిత్రోత్సవాలు జరగనున్నాయి. 25న ఉదయం స్వామీజీ ఆధ్వర్యంలో తీర్థ గోష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు.

27న ఉత్తర తిరుపతి క్షేత్రంలో లక్ష దీపోత్సవం

నిజామాబాద్ సిటీ: నగరంలోని గంగాస్థాన్ ఫేస్ 2 ఉత్తర తిరుపతి క్షేత్రంలో ఈ నెలా 27న కార్తీక లక్ష దీప మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి దత్త పీఠ ఉత్తరాధిపతి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ పాల్గొననున్నారు. అలాగే శివపార్వతుల కల్యాణం, శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ అనుగ్రహ భాషణ కార్యక్రమాలు జరుగనున్నాయి. భక్తులు అధిక సంఖ్యకలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు



రుద్రూర్: కార్తీక ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విఠలేశ్వరస్వామి ఆలయంలో మహిళలు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో దేవతామూర్తులకు అభిషేకం, పుష్పలంకరణ చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండరీపూర్ సాంప్రదాయాన్ని అనుసరించి గత నెల పౌర్ణమి నుంచి ఆలయంలో ప్రతి రోజూ కాకడ హరతి, పూజలు నిర్వహిస్తున్నారు. ద్వాదశి సందర్భంగా శుక్రవారం అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చిదుర వీరేశం, గెంటేల సాయిలు తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రెంజల్(బోధన్): రెంజల్ మండల కేంద్రంలో ముత్యాలమ్మ ఆలయ మూడో వార్షికోత్సవ వేడుకలను గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానంచేశారు. పోతరాజు మదన్, కర్కొల్లి గంగాధర్, పోచయ్యతోపాటు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులున్నారు.

గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం





సికింద్రాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ విమల, బీఆర్ఎస్ నేతలు.. బాలానగర్‌లో..

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఎంపీపీ కుంచాల విమల, జెడ్పీటీసీ తనుజారెడ్డి, నాయకులు కుంచాల రాజు, పొట్కురి శ్రీనివాస్ రెడ్డి, మైదం రాజన్న, పుప్పాల శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, పోతే రాజు, దేవరాజ్, సతీష్, గంగారెడ్డి, బాల్ కిషన్, కొమిరె రాజు, సంతోష్ పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: డిచ్‌పల్లి మండంలోని ఘన్‌పూర్, ఇస్లాంపుర, గాంధీనగర్ ప్రాంతాల్లో గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి ఆశీర్వదించి, గెలిపించాలని కోరారు. నాయకులు ఖైసర్, సర్దార్ నరేందర్‌సింగ్ పాల్గొన్నారు.



ఇస్లాంపుర కాలనీలో కాంగ్రెస్ నాయకులు

ఖోఖో పోటీల్లో కేజీబీవీ సత్తా

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు 42వ ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో సత్తాచాటి ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థులను పాఠశాల సిబ్బంది గురువారం అభినందించారు. ఎస్‌వో భవాని, పీఈటీ స్రవంతి పాల్గొన్నారు.

ఓటు దేశ భవిష్యత్తును మారుస్తుంది

ఆర్మూర్‌టౌన్: ప్రజాస్వామ్యానికి ఓటు పునాదని, దేశ భవిష్యత్తును మార్చివేస్తుందని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి ధర్మనాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మనాయక్ మాట్లాడుతూ.. ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలని, విస్తృత ప్రచారం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, రంగోళి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్వీప్ జిల్లా నోడల్ అధికారి సురేశ్, డీఆర్డీవో చందర్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి ఎస్‌కె రసూల్ బీ, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ శైలీ బెల్లాల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యం



నడిపల్లితండాలో మాట్లాడుతున్న నాయకులు

డిచ్‌పల్లి: రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మహబూబాబాద్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కర్త సీతారాంనాయక్ అన్నారు. మండలంలోని నడిపల్లి తండాలో గురువారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులను కించపరిచే విధంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే గిరిజనులకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించామన్నారు. 60 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ లంబాడ జాతికి ఒరగబెట్టిందేమి లేదన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత గిరిజనుల బంధు పథకానికి శ్రీకారం చుడతారన్నారు. బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్‌నాయక్, తండా సర్పంచ్ ప్రమీల రాజేష్, మాజీ కార్పొరేటర్ చాంగుబాయి, విఠల్‌రాథోడ్, చింత శ్రీనివాస్‌రెడ్డి, దాసరి లక్ష్మీనర్సయ్య, అమీర్, రాకేష్, బలరాం, హరినాయక్, నల్లవెల్లి సాయిలు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,535	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	15	30
బీర్నిసకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	ఆదికే శవ(తెలుగు)-10.40,1.35 7.25,10.30 సౌండ్ పార్టీ(తెలుగు)-4.30
స్క్రీన్-3	కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.35, 4.25,10.25 మంగళవారం(తెలుగు)-1.30 మాధవే మధుసూదనా(తెలుగు)-7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదికేశవ(తెలుగు)-11.00,1.50, 4.40,7.30,10.20
స్క్రీన్-2	కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.00, 1.00,7.10,10.10 మంగళవారం(తెలుగు)-4.00
స్క్రీన్-3	టైగర్-3(హిందీ)-12.40,6.45 కోడా కోలా(తెలుగు)-4.05 మంగళవారం(తెలుగు)-10.10
స్క్రీన్-4	టైగర్-3(హిందీ)-10.05 సౌండ్ పార్టీ(తెలుగు)-1.40 మాధవే మధుసూదనా(తెలుగు)-4.25
దేవి	ఆదికేశవ(తెలుగు)
నటరాజ్	కోట బొమ్మాళి పీఎస్(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	మంగళవారం(తెలుగు)